# sanskriti'20 Photo Gallery



Two day National Level Students Cultural Carnival **‘SANSKRITI’ 20’** poster was launched by the Principal **Prof. K.Ashoka Reddy** during on 18$^{th}$ February, 2020.

# INVITATION

The Management, Principal, Staff and Students of

**KAKATIYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE, Warangal**

Cordially invite you to the inaugural function of

# Sanskriti'20

## A NATIONAL LEVEL CULTURAL CARNIVAL

***Organized by Student Activity Centre (SAC)***

Date: **February 28, 2020 (Friday)**

Time: **10:00 a.m.**

Venue: **Auditorium**

Sri. Goreti Venkanna
*A Renowned Poet*
has kindly consented to be the Chief Guest

Dr. Alluri Murthy Raju
*Chairman, Governing Body, KITS Warangal*
will preside over the function

Capt. V. Lakshmikantha Rao, M.P.(RS)
*Secretary & Correspondent, KITS Warangal*
&
Sri P. Narayana Reddy
*Treasurer, KITS Warangal*
will grace the occasion

Mr. G. Sajan Kumar
*Student Coordinator*

Mr. D. Nithish Bhargav
*General Secretary*

Sri M. Narasimha Rao
*Convener, Sanskriti'20*
*Associate Dean, Student Affairs*

Dr. G. Raghotham Reddy
*Chairman, Sanskriti'20*
*Dean, Student Affairs*

Dr. K. Ashoka Reddy
*Chief Patron, Sanskriti'20*
*Principal*

KAKATIYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE, Warangal
(An Autonomous Institute under Kakatiya University, Warangal)

ESTD:1980
KITSW

# PROGRAMME

10:00a.m.: Welcome

10:05a.m.: Jyothi Prajwalana, Invocation & Inviting guests onto the Dais

10:10a.m.: Report by Student Coordinator, Sanskriti'20

10:15a.m.: Address by General Secretary, Sanskriti’20

10:20a.m.: Welcome by Convener, Sanskriti'20

10:25a.m.: Report by Chairman, Sanskriti'20

10:30a.m.: Address by the Principal

10:40a.m.: Address by the Treasurer, KITSW.

10:50a.m.: Address by the Secretary & Correspondent, KITSW.

10:55a.m.: Introduction of Chief Guest

11:00a.m.: Address by the Chief Guest

11:05 a.m.: Release of Magazine by the Chief Guest

11:10a.m.: Presidential Remarks by Chairman, Governing Body, KITSW.

11:15a.m.: Felicitation to the Guest

11:20a.m.: Vote of Thanks

## SANSKRITI’20DAY SCHEDULE

## DAY-4 SCHEDULE (Date: 28-02-2020)

### Venue: Auditorium

| Event Name | Timing | Student In-charge | Mobile No. | Venue In-charge |
|---|---|---|---|---|
| Inaugural Function | 10.00 AM to 11.30 AM | **Anchors**<br>Vijay Venu Gopal<br>P.Gopi Chander Sanober | 7675043043<br>9550088813 | **Chairman**<br>B.Anushma (7675043043)<br>**Convener**<br>E.Shylesh (9550088813) |
| Welcome Dance | 11:30 AM to 11:40 PM | | | |
| Traditional Beats (in front of B-VI) | 12:00PM to 3.30PM | D.Nithish Bhargav | 9542699412 | D.Nithish Bhargav |

### Venue: SH-1

| Event Name | Timing | Student In-charge | Mobile No. | Venue In-charge |
|---|---|---|---|---|
| Art Gallery Display | 10:00 AM to 4:00 PM | T.Shiny | 9100726780 | **Chairman**<br>M.Srija (9959161536)<br>**Convener**<br>E.Shylesh |
| Rang Barse | 2:00 PM to 03:00 PM | V.Pradyumna | 6305037081 | |
| Face Painting | 3:00 PM to 4:00 PM | M.Srija | 9959161536 | |

### Venue: Main Stage

| Event Name | Timing | Student Inchare | Mobile No. | Venue Incharge |
|---|---|---|---|---|
| Medley Singing | 6:00PM to 6:20PM | P.Mrudula | 7893145502 | **Chairman**<br>P.Mrudula (7893145502)<br>**Convener**<br>S.Sai Jagath (8639448977) |
| Dance Performances | 6:20PM to 6:50PM | B.Anushma | 7675043043 | |
| ELEGANTICA (Round 1) | 6.50Pm to 7:10PM | D.Nithish Bhargav | 9542699412 | |
| ELEGANTICA (Round 2) | 7:10PM to 7:40PM | G.Sajan Kumar | 7386749990 | |
| Pro Show by REVANTH | 7:40PM to 9:45PM | S.Sai jagath | 8639448977 | |
| Bollywood DJ by DJ MARK | 9:45PM to 10:30PM | E.Shylesh | 9550088813 | |

**SANSKRITI'20DAY SCHEDULE**

**DAY-2 SCHEDULE (Date: 29-02-2020)**

**Venue: Auditorium**

| Event Name | Event Time | Student In-charge | Mobile No. | Venue In-charge |
|---|---|---|---|---|
| Western Beats<br>(in front of B-VI) | 10.00 AM to 12.30 PM | G.Sajan Kumar | 7386749990 | **Chairman**<br>E.Shylesh (9550088813)<br>**Convener**<br>B.Anushma (7675043043) |
| Dancing Gala | 12:30 PM to 1:40 PM | G.Gayatri | 9100476493 | |
| Singing Gala | 02:00 PM to 3.30 PM | E.Shylesh | 9550088813 | |

**Venue: SH-1**

| Event Name | Timing | Student In-charge | Mobile No. | Venue In-charge |
|---|---|---|---|---|
| Gallery &<br>T-Shirt Painting | 10:00 AM to 4:00PM | T.Shiny | 9100726780 | **Chairman**<br>M.Srija (9959161536)<br>**Convener**<br>T.Shiny (9100726780) |

**Venue: Main Stage**

| Event Name | Timing | Student In-charge | Mobile No. | Venue In-charge |
|---|---|---|---|---|
| Medley Singing | 6:00PM to 6:20PM | P.Mrudula | 7893145502 | **Chairman**<br>S.Sai Jagath (8639448977)<br>**Convener**<br>P.Mrudula (7893145502) |
| Dance Performances | 6:20PM to 6:50PM | S.Sai jagath | 8639448977 | |
| Band Performance | 6.50Pm to 7:30PM | E.Shylesh | 9550088813 | |
| ELEGANTICA (Round 3) | 7:30PM to 8:15PM | D.Nithish Bhargav,<br>G.Sajan Kumar | 9542699412<br>7386749990 | |
| Pro Show by RANINA REDDY | 8:15PM to 9:30PM | B.Anushma | 7675043043 | |
| SUNBURN DJ by DJ MARK | 9:30PM to 10:30PM | M.Srija | 9959161536 | |

Sri M.Narasimha Rao
Associate Dean, Student Affairs

Dr. G.Raghotham Reddy
Dean Student, Affairs




Addressing by the **Sri Goreti Venkanna,** a popular Indian poet during two day National Level Students Cultural Carnival **'SANSKRITI' 20'** on 28th February, 2020.



Souvenir released by the **Sri Goreti Venkanna,** a popular Indian poet during two day National Level Students Cultural Carnival **'SANSKRITI' 20'** on 28th February, 2020.





Dr. G. RAGHOTHAM REDDY


FEBRUAR
INAUGURA
Sponsors:
NEXA
Dr. G. RAGHOTHAM REDDY
Chairman, Sanskriti'20
Sri. GORETI VENKANNA
Chief Guest, sanskriti'20


Dr. K. ASHOKA REDDY


INAUGURAL FUNCTION
Title Sponsors:
PACHHIMIRCHI
Refreshing Partner:
Sri. GORETI VENKANNA


Title Sponsors:
PACHHIMIRCHI
NEXA
G. RAGHOTHAM REDDY
Chairman, Sanskriti'20
Sri. GORETI VENKANNA
Chief Guest, sanskriti'20








Co-Sponsors:
SURYA
REDDY
Sri. M. NARASIMHA RAO

# కిట్స్‌లో 28, 29 కల్చరల్ ఫెస్ట్



హసన్‌పర్తి, ఫిబ్రవరి 18, (ప్రజాతంత్ర విలేకరి) : వరంగల్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 28, 29 తేదీల్లో జాతీయ స్థాయి విద్యార్థి కల్చరల్ ఫెస్ట్ 'సంస్కృతి 20' పేర నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అశోకారెడ్డి తెలిపారు. మంగళవారం కల్చరల్ ఫెస్ట్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోకారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి, మన దేశ సంస్కృతిని కాపాడుట ఈ పండుగ ఒక దిశా నిర్ధేశాన్ని సూచిస్తుందన్నారు. 28న ప్రారంభ సమావేశంలో ఇండియన్ ఐడల్ విన్నర్ ఎల్‌వి.రేవంత్, డిజె మార్క్ కళల పండుగ, నైట్ షోలు జరుగుతాయని, రెండో రోజు వెస్టర్న్ కల్చర్ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫసర్ జి.రఘోత్తంరెడ్డి, అసోసియేట్ డీన్ నర్సింహారావు, ఎండిఎఫ్ జనరల్ సెక్రటరీ దొంతు నితీష్‌భార్గవర్, కోఆర్డినేటర్ సజన్ గోల్కొండ, రోహిత్ చంద్ర, చరణ్‌రెడ్డి, సుప్రహూత్‌రెడ్డి, సమీక్ష, జగన్, అనుప్మారెడ్డి, మృదుల, ప్రవీణ్‌రెడ్డి, పిఆర్వో ప్రభాకరాచారి, విభాధిపతులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సంస్కృతి- 2020 పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డాక్టర్ అశోక్‌రెడ్డి

హసన్‌పర్తి: కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 28వ తేదీ నుంచి రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయస్థాయి విద్యార్థి కలచ్రరల్ ఫెస్ట్ (సంస్కృతి- 2020)పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీయడానికి కలచ్రరర్ ఫెస్ట్ దోహదపడుతుందన్నారు.

రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం సందర్భంగా వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలి రోజు ఇండియన్ ఐడల్ ఎల్. రేవంత్, డీజే మార్గ్, చివరి రోజు పాప్‌సింగర్ రనైణారెడ్డి పాల్గొంటారని తెలిపారు. కిట్స్ స్టూడెంట్ ఆక్టివిటి సెంటర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ రఘోత్తంరెడ్డి, ప్రొఫెసర్ నర్సింహారావు, స్టూడెంట్ కో ఆర్డినేటర్ దొంతు నితీష్ భార్గవ్, విద్యార్థి ప్రతినిధులు చరణ్‌రెడ్డి, సుప్రూత్‌రెడ్డి, సమీక్ష, జగత్, అనుప్మారెడ్డి, మృదుల, ప్రణీత్‌రెడ్డి, పీఆర్వో ప్రభాకరాచారి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
Wed, 19 February 2020
https://epaper.sakshi.com/c/49352264

నమస్తే తెలంగాణ

# 28,29 తేదీల్లో కిట్స్‌లో సంస్కృతి-2020

భీమారం,ఫిబ్రవరి18: గ్రేటర్ పరిధిలోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఈనెల 28,29 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి సంస్కృతి ఉత్సవాల్లో భాగంగా కిట్స్ సంస్కృతి-2020ని ప్రారంభించనున్నట్లు కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం జాతీయ కల్చరల్ ఫెస్ట్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ సంస్కృతి-2020 వేడుకలకు ప్రముఖ టాలీవుడ్ గాయకుడు ఎల్‌వీ రేవంత్, డీజే గాయకురాలు సన్‌బర్న్, రనైనారెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమాలను స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ చైర్మన్ ప్రొఫెసర్ రఘోత్తమరెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్ నర్సింహారావు, ఎండీఎఫ్ జనరల్ సెక్రటరీ దొంతు నితీశ్ భార్గవ్, విద్యార్థి కల్చరల్ క్లబ్ కో-ఆర్డినేటర్ సృజన్, ప్రతినిధులు రోహిత్ చంద్ర నిర్వహించనున్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి

Date : 19/02/2020 EditionName : Warangal Urban PageNo : Page 03

ఈనాడు
epaper.eenadu.net




వాల్ ఆర్ట్ ఎదుట ప్రొఫెసర్ రమేశ్‌రెడ్డితో విద్యార్థులు, అధ్యాపకులు

# 'సంస్కృతి-20'కి పలువురు ప్రముఖులు

**భీమారం, న్యూస్‌టుడే:** హసన్‌పర్తి మండలం భీమారంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ ఆధ్వర్యంలో ఈనెల 28, 29 తేదీల్లో సంస్కృతి-20 వేడుక నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.అశోక్‌రెడ్డి గురువారం న్యూస్‌టుడేకు తెలిపారు. కళాశాలలోని 6వ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన సంస్కృతి-20 వాల్ ఆర్ట్‌ను ఫొటోగ్రఫి అండ్ మిడియా క్లబ్ జనరల్ సెక్రటరీ సుప్రూత్‌రెడ్డి, డీన్ ప్రొఫెసర్ పి.రమేశ్ రెడ్డి ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ వేడుకలో జానపద గాయకుడు గోరెటి వెంకన్న, కళాశాల కార్యదర్శి కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, మ్యూజిక్ నైట్ షోలో ప్రముఖ సినీ గాయకుడు ఎల్.వి. రేవంత్ పాల్గొంటారన్నారు. 29న జరిగే మ్యూజికల్ నైట్ షోలో ప్రముఖ గాయని రనినారెడ్డి పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

Date : 28/02/2020 EditionName : TELANGANA( WARANGAL, WARANGAL WEST ) PageNo : Page 05

# నేడు సంస్కృతి 20 ప్రారంభోత్సవం

విద్యారణ్యపురి, ఫిబ్రవరి 27, (ప్రజాతంత్ర విలేకరి) : కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 28న జాతీయ స్థాయి సాంస్కృతిక పండుగ సంస్కృతి 20 ప్రారంభోత్సవం




జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ అశోకారెడ్డి తెలిపారు. సంస్కృతి 20 ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సింగర్ గోరెటి వెంకన్న హాజరవుతారని సభకు డాక్టర్ ఎ.మూర్తిరాజు అధ్యక్షత వహిస్తారని, కళాశాల కార్యదర్శి కెప్టెన్ లక్ష్మీకాంతారావు, కోశాధికారి నారాయణరెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా సంస్కృతి 20 వాల్ ఆర్ట్‌ను సుప్రూతరెడ్డి, అడ్మిన్ రమేష్‌రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కార్యక్రమంలో సజ్జన్ కుమార్, డాక్టర్ ప్రభాకరాచారి, రిత్విక్‌రెడ్డి, యోగేష్, జగన్, సోమనాథ్, కార్తీక్, రిశీక్, రోహిత్ వివిధ విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి కిట్స్‌లో 'సంస్కృతి-2020'



**వాల్ ఆర్ట్ ప్రారంభోత్సవంలో డీన్ రమేష్‌రెడ్డి, తదితరులు**

హసన్‌పర్తి: హసన్‌పర్తి ఎర్రగట్టు గుట్టలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు 'సంస్కృతి–2020' వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన వాల్ ఆర్ట్‌ను విద్యార్థి ప్రతినిధి, ఫొటోగ్రఫీ అండ్ మీడియా క్లబ్ సెక్రటరీ సుప్రూత్‌రెడ్డి, కళాశాల డీన్ రమేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఆఫైర్ డీన్ డాక్టర్ రఘోత్తంరెడ్డి, కన్వీనర్ నర్సింహ్మారావు, పీఆర్వో ప్రభాకరాచారి, విద్యార్థి ప్రతినిధులు దొంతు నితీష్‌భార్గవ తదితరులు పాల్గొన్నారు. ఈ 'సంస్కృతి' ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా జానపద కళాకారుడు గోరెటి వెంకన్నతో పాటు కళాశాల చైర్మన్ అల్లూరి మూర్తి రాజు, కార్యదర్శి కెప్టెన్ లక్ష్మీకాంతరావు, కోశాధికారి నారాయణరెడ్డి హాజరవుతారని ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి తెలిపారు.

సాక్షి వరంగల్ సిటీ
Fri, 28 February 2020
https://epaper.sakshi.com/c/49453990

ఈనాడు
epaper.eenadu.net

## సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సింది యువతరమే

### జానపద గాయకుడు, రచయిత గోరటి వెంకన్న

**భీమారం, న్యూస్‌టుడే:** ఇంజినీరింగ్ చదువుతున్న యువతరం సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు కృషి చేయాలని తెలంగాణ జానపద గాయకుడు, రచయిత గోరటి వెంకన్న అన్నారు. వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం భీమారంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి విద్యార్థి సాంస్కృతిక పండుగ (సంస్కృతి- 20) కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువతరం పాశ్చాత్య నాగరికత మోజులో పడి వెలకట్టలేని మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నాశనం చేయవద్దని సూచించారు. సంస్కృతి-20 పేరుతో ఇంజినీరింగ్ విద్యార్థులు ఇంత చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన తెలిపారు. పలు సామాజిక అంశాలపై స్వయంగా రాసి పాడిన అద్భుతమైన పాటలను వేదికపై వెంకన్న ఆలపించి అందరినీ మంత్రముగ్ధులను చేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ పాటవాలను వెలికితీసేందుకే సంస్కృతి-20 కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్ సంస్కృతి చైర్మన్ డాక్టర్ జి.రఘోత్తమరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వేదికలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు దోహదపడతాయన్నారు. వేదికపై విద్యార్థులు, అధ్యాపకులు రూపొందించిన సంస్కృతి-20 మేగజైన్‌ను గోరటి వెంకన్న, కెప్టెన్ లక్ష్మీకాంతరావు ఆవిష్కరించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ బాడీ చైర్మన్ డాక్టర్ ఎ.మూర్తిరాజు, ట్రెజరర్ పి.నారాయణరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి, యాజమాన్య సభ్యులు రాంరెడ్డి, హరీశ్, ప్రోగ్రాం కన్వీనర్ ఎం.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



**సంస్కృతి-20 వేడుకలను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న గోరటి వెంకన్న**

Telangana Today
Monday, March 02, 2020



# Goreti Venkanna launches KITS cultural carnival in Warangal

Venkanna asks the students to take up research on topics that would be useful for farmers and labourers

Facebook Twitter LinkedIn Pinterest

By TelanganaToday | Published: 28th Feb 2020 9:16 pm



*Singer Goreti Venkaknna felicitated during the inaugural session of Sanskriti' 20 at KITS in Warangal.*

**Warangal Urban**: Popular folk lyricist and singer Goreti Venkanna urged students to preserve our culture and heritage for the benefit of the future generations.

Inaugurating the two-day national-level cultural carnival "Sanskriti '20" at Kakatiya Institute of Technology and Science (KITS) here on Friday, Venkanna asked the students to take up research on topics that would be useful for farmers and labourers.

"Students needs to emulate great leaders and philosophers such as Gandhi, Buddha, Ramana Maharshi, Rabindranath Tagore and Vivekananda," he said.

The Photography & Media Club (PMC) students painted graffiti for promoting the cultural carnival and was inaugurated by PMC general secretary Ch Suhuruth Reddy.

KITSW principal Prof K Ashoka Reddy said Sanskriti was one of the student-friendly cultural fests in the State.

"It is an important event to promote our culture and heritage, and to take the pressure off students. All the departments and committees of SAC are actively involved in the organising of this event," he added.

# Foot-tapping songs and dance cap Sanskriti'20 fest

**HANS NEWS SERVICE**

**Warangal:** The two-day national level cultural carnival Sanskriti'20 oganised by the Student Activity Centre (SAC) of the Kakatiya Institute of Technology & Science, Warangal, concluded on Saturday.

While the fest was inaugurated by renowned folk lyricist and singer Goreti Venkanna, later in the day it was famed singer and Indian Idol winner L V Revanth set the students on fire with his foot-tapping numbers.



Indian Idol winner L V Revanth performing at the Sanskriti'20 in Warangal on Saturday

Goreti Venkanna who sought the students to protect the culture and heritage of the land, told them to come up with innovations that cater to the needs of rural areas, besides paving way for all round development. "Idolise the greats like Mahatma Gandhi, Goutham Buddhu, Ramana Maharshi, Rabindranadh Tagore and Swami Vivekananda, instead of wasting time on smart phones," he said. Principal Prof K Ashoka Reddy emphasised the need for protecting the culture and heritage of the region. Fashion show Elegantica, and the performance of the Ranina Reddy and Sunburn DJ were highlights of the programme.

Governing Body chairman, Dr A Murthy Raju, MP Capt. V Lakshmikantha Rao, KITSW treasurer P Narayana Reddy, management member A Harish, G Raghotham Reddy, M. Narasihma Rao, P Ramesh Reddy, MDF club general secretary Donthu Nithish Bhargav, Sanskriti co-ordinator Sajan Golkonda, DISCO GS Rohith Chandra, AV Charan Reddy, Ch Suhruth Reddy, Sameeksha Thumma, Mrudula Parmi, Praneesh Reddy, Yogesh and PRO Dr. D Prabhakara Chary were among others present.

కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, ఓడీసీఎంఎస్ చైర్మన్‌గా రామస్వామినాయక్, వైస్ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం హన్మకొండలోని డీసీసీబీ కార్యాలయంలో పాలక మండలికి ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల అధికారి మద్దిలేటి ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు చైర్మన్ , వైస్‌చైర్మన్ ఎన్నికకు నామినేషన్లు

రైతుల సంక్షేమం కోసం చేపట్టిన అనేక కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో డీసీసీబీ, ఓడీసీఎంఎస్‌కు ఎంపికైన నూతన పాలకవర్గాలు రైతుల సంక్షేమ కోసం కృషి చేయాలని కోరారు. –వరంగల్ ప్రధాన ప్రతినిధి, నమస్తేతెలంగాణ/సుబేదారి/మట్టెవాడ విలేకరులు



గాయని రనీనారెడ్డి

## ర్యాంప్‌వాక్ అదుర్స్..

- పాటలతో ఉర్రూతలూగించిన గాయని రనీనారెడ్డి
- నృత్యాలతో సందడి
- కిట్స్‌లో ముగిసిన సంస్కృతి-20

20



విద్యార్థుల ర్యాంప్‌వాక్





# కిట్స్‌లో జోష్..









- అదిరేటి డ్రెస్‌ల్లో ర్యాంప్ వాక్
- ఉర్రూతలూగించిన ప్రముఖ సింగర్ రనీనారెడ్డి
- ముగిసిన సంస్కృతి-20

భీమారం, ఫిబ్రవరి 29: కిట్స్ కాలేజీలో ర్యాంప్‌షోలు...డీజేలు.. ప్రముఖ సింగర్ రనీనారెడ్డి, పాప్ సింగర్ కేథరిన్, ఆలపించిన గీతాలు విద్యార్థుల్లో జోష్‌ను నింపాయి. నగరంలోని భీమారం కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం రాత్రి సంస్కృతి–20 ఉత్సవం ముగిసింది. ప్రముఖ సింగర్ రనీనారెడ్డి గీతాలను ఆలపిస్తూ విద్యార్థులను ఉర్రూతలూగించాయి. విద్యార్థులు చేసిన నృత్యాలు.. పాటలు సందడే ...సందడిగా ఉల్లాసంగా ఉత్సాహంగా విద్యార్థుల్లో జోష్ నింపింది. రనీనా రెడ్డి పాటతో పాటు స్టెప్పులు వేస్తుంటే విద్యార్థులు కేరింతలు కొట్టారు. విద్యార్థులు అదిరేటి డ్రెస్‌లతో ర్యాంప్ షోలు ఆకట్టుకున్నాయి.











# ర్యాంప్ వాక్‌లు.. ఫోక్ సాంగ్‌లు

## కేక పుట్టించిన కిట్స్ స్టూడెంట్స్





రాములో.. రాములా అంటూ పాటలు.. వెస్టన్ మ్యూజిక్‌కు డ్యాన్సులు.. ర్యాంప్‌షోలో మోడల్స్‌ను మించి డ్రెస్సులు.. కిట్స్ ఇంజినీరింగ్ స్టూడెంట్లు కేక పుట్టించారు. జాతీయ స్థాయి కల్చరల్ కార్నివాల్ సంస్కృతి– 20 ప్రోగ్రాం రెండో రోజు జోష్‌తో సాగింది. బాలీవుడ్ సింగర్ రనైనా రెడ్డి నైట్ షో అలరించింది.

- హసన్ పర్తి, వెలుగు





# కిట్స్ స్టూడెంట్స్ అదుర్స్





హసన్ పర్తి, వెలుగు : కిట్స్‌స్టూడెంట్స్‌దుమ్ము లేపిన్రు.. వివిధ సాంప్రదాయ దుస్తులు ధరించి ర్యాంప్ పై సందడి చేశారు. కిట్స్ కాలేజీలో రెండు రోజుల జాతీయ స్థాయి కల్చరల్ కార్నివాల్ సంస్కృతి–20 సంప్రదాయం, ఆధునికత మేలవింపుగా సాగి యువతను ఉర్రూతలూగించింది. శనివారం వెస్ట్రన్ బిట్స్‌లతో మొదలైంది. ఉదయం డాన్సులు, పాటలు, ఆర్ట్ గోలరీ, సోలో సింగింగ్, ఫోక్ సింగింగ్, డాన్స్ ఫర్ఫార్మెన్స్, బ్యాండ్ పర్ఫామెన్స్, రాక్ బ్యాండ్, ఫ్యాషన్ షోలు నిర్వహించారు. రాత్రి మ్యూజిక్ పాటలు డాన్స్ లతో ప్రముఖ బాలీవుడ్ సింగర్ రనైనా రెడ్డి నైట్ షో, జిగేల్ జిగేల్ లైట్ తేజ వసంత వేళలో స్టూడెంట్స్ డాన్స్‌లు కేరింతలతో కొనసాగింది.







# కెవ్వు కేక!

- ఆటాపాటలతో సినీ గాయని రనీనారెడ్డి సందడి
- ముగిసిన 'సంస్కృతి-20' వేడుకలు



నృత్యంతో అదరగొట్టిన విద్యార్థినులు

**భీమారం, న్యూస్‌టుడే:** వరంగల్‌అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం భీమారంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సంస్కృతి-20 పేరుతో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి విద్యార్థి కల్చరల్ కార్నివాల్ శనివారం రాత్రి ముగిసింది. ప్రముఖ సినీ గాయని రనీనారెడ్డి వేదికపై నుంచి 'హాయ్ కిట్స్ వరంగల్.. అందరూ బాగున్నారా' అంటూ పలకరించారు. విద్యార్థుల కేరింతలతో కళాశాల ప్రాంగణం మార్మోగింది. రనీనారెడ్డి ఆట పాటలతో విద్యార్థులను ఉర్రూతలూగించారు. హరేగ్గా హరేగ్గా హరేగ్గా...హరే హరే.., అమ్ముదూ లెట్స్ దూ కుమ్ముదూ.., ఎప్పుడు పాయింటేసేవాడు.. ఇప్పుడు లుంగీ కట్టాడు...ఎప్పుడూ షర్టు వేసేవాడు ఇప్పుడు జుబ్బా తొడిగాడు.., మ్యూజిక్ ఓకే..డిస్కో ఓకే.. మూవీ ఓకే..స్లోలీ స్లోలీ.. అంటూ పాటలు పాటి అదుర్స్ అనిపించారు. డి.జె.మ్యూజిక్ సిస్టమ్స్, డీజే మార్ష్ సన్‌బర్న్ మ్యూజిక్, విద్యార్థుల బ్యాండ్ పెర్ఫార్మెన్స్, విద్యుత్ దీపాల కాంతులతో వేదిక కళకళలాడింది. కుర్చీల్లో కూర్చున్న విద్యార్థులు సైతం చిందులేశారు. పలువురు విద్యార్థులు వేదిక మీదికి వచ్చి స్టెప్పులు వేశారు. ఎలిగంటిక ఫ్యాషన్ వాక్, సన్‌బర్న్ లైవ్ లవ్ డ్యాన్స్ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇంజినీరింగ్ విద్యార్థుల ర్యాంప్ వాక్, ఫ్యాషన్ షో, డిస్కో నృత్యాలు, గాయకుల పాటలు అలరించాయి. సంస్కృతి-20ను పురస్కరించుకొని వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇంజినీరింగ్ విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో సందడి చేశారు. గాయనీ రనీనారెడ్డితో కలిసి అధ్యాపకులు, విద్యార్థులు వేదికపై నృత్యం చేశారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, ట్రెజరర్ పి.నారాయణరెడ్డి, ప్రోగ్రాం డీన్ స్టూడెంట్ అఫైర్స్ సంస్కృతి ఛైర్మన్ జి.రఘోత్తమరెడ్డి, ప్రిన్సిపల్ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ర్యాంపుపై నడుస్తున్న యువతి



పాటలు పాడుతున్న రనీనా రెడ్డి



రోనాల్డ్ బృందం లైట్స్ అవుట్ బ్యాండ్



విద్యార్థుల సందడి

CRASH COURSE
NEET/EAMCET All Subjects daily
Special Focus on Physics from 19-03-2020
FOUNDATION For 7,8,9,10
WARANGAL INSTITUTE OF PHYSICS
9908171225

నమూనా ప్రకటన
బహిరంగ ప్రకటన
విజ్ఞతగల నిర్ణయం వివాదాలకు అతీతం
GST 5% అదనం
లక్షల విలువైన స్థిరాస్తిని కొనేముందు సరైన నిర్ణయం తీసుకోవడం అవసరం.
'ఈనాడు'లో బహిరంగ ప్రకటన ఇవ్వడం ఎంతో సులభం.
జిల్లా పేజీలో ప్రకటన ఖర్చు చాలా తక్కువ
వివరాలకు సంప్రదించండి:
8008001791, 9652885844, 8008695558

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వరంగల్ అర్బన్ 20
శనివారం 29, ఫిబ్రవరి 2020



గీతాలాపన చేస్తున్న రేవంత్, ప్రత్యూష

# 'సంస్కృతి' సంబురం

- కిట్స్‌లో హోరెత్తిన సాంస్కృతికోత్సవం
- ఉర్రూతలూగించిన గాయకులు ప్రత్యూష, రేవంత్
- చిందేసిన విద్యార్థులు... ఆద్యంతం హుషారు
- గోరటి వెంకన్న చేతుల మీదుగా వేడుక ప్రారంభం



విద్యార్థుల కేరింతలు

## కిట్స్‌లో హోరెత్తిన 'సంస్కృతీ'



ఫ్యాషన్ షోలో విద్యార్థుల సందడి

**హసన్‌పర్తి, ఫిబ్రవరి 29:** ఎర్రగట్టుగుట్ట వద్ద గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న కల్చరల్ ఫెస్ట్ సంస్కృతీ-20 శనివారంతో ముగిసింది. కళాశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థుల డ్యాన్స్ గాల, సింగింగ్ గాల, మెలోడి సింగింగ్, సోలో, ఫోక్ సింగింగ్, డ్యాన్స్, బ్యాండ్ పర్‌ఫార్మెన్స్, రాక్ బాండ్, ఫ్యాషన్ షోలు జరిగాయి. కళాశాలలో విద్యార్థుల సందడి నెలకొంది. ఎటుచూసినా విద్యార్థుల హడావిడితో, సంప్రదాయ దుస్తులతో హంగామా చేశారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. రాత్రి ముగింపు కార్యక్రమంలో జిగేల్ జిగేల్‌మనే లైట్లతో ఆహూతులను అలరించాయి. బాలీవుడ్ సింగర్ రనైనారెడ్డి, డీజేమార్క్ సన్‌బర్గ్ డ్యాన్స్ ప్రోగ్రామ్‌లు అలరించాయి. కళాశాల ప్రాంగణం అంతా హోరెత్తింది. సింగర్స్‌తో పాటు అధ్యాపకులు చిందులు వేశారు. దొంతు నితీష్ భార్గవ్, సజన్ గోల్కొండ టీంలు ప్రదర్శించిన ఫ్యాషన్ షో అదిరింది. శైలేష్, రోషన్ రోనాల్డ్, కౌషిక్, భానుప్రకాశ్, కావ్య, హేమంత్‌ల పాటలతో అదరగొట్టారు. విద్యుత్తు కాంతి వెలుగుల్లో కళాశాల ప్రాంగణం కాంతివంతమైంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి, డీన్ రఘోత్తమరెడ్డి, కన్వీనర్ ఎం.నర్సింహారావు, కో-ఆర్డినేటర్స్ సజన్ గోల్కొండ, ఎండీఎఫ్ క్లబ్ కార్యదర్శి దొంతు నితిష్ భార్గవ్, ప్రతినిధులు సుహాస్‌రెడ్డి, రిత్విక్‌రెడ్డి, అనుష్మాన్‌రావు, పి.మృదుల, బి.నూతన, పీఆర్వో దాసరోజు ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.





హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు



ఫ్యాషన్ పరేడ్ చేస్తున్న విద్యార్థులు


### JOB ANNOUNCEMENT FOR TEACHERS

Golden Oak is a group of premier schools established with a vision to provide stimulating and high quality education and to make each student a competent individual and a true global citizen.

We are recruiting experienced and passionate teachers with good teaching and communicative skills, who can mould our students into impeccable life-long learners.

**Position 1: High School Teachers** (all subjects)
Min Experience: **3 years**
Salary: **Upto 35000/-**

**Position 2: Primary School Teachers** (all subjects & mother teachers)
Min Experience: **2 years**
Salary: **Upto 25000/-**

**Position 3: Pre-primary Teachers**
Min Experience: **1 year**
Salary: **Upto 18000/-**

**Position 4: Other Vacancies**
- PET & Sports Coaches (Male & Female)
- Teachers for Vocal & Instrumental Music; Dance; Yoga; Art & Craft.
Salary: **Upto 20000/-**

**Please Note :** Vacancies are for our 3 campuses.
Charming & caring personality with fluency in English and Telugu must.
Primary school teachers with CBSE school experience shall be given priority.

Interested & eligible candidates can submit their resume along with photograph to **goldenoakhnk@gmail.com** before **5th March 2020**

Golden Oak SCHOOL

| Campus:1 | Campus:2 | Campus3 |
|---|---|---|
| Kapuwada, HNK. | Shivanagar, WGL. | Kothawada, WGL. |

**Contact : 0870-2979917, 9121621611**

# 'షో' అదిరింది!

- పాటలతో ఆకట్టుకున్న రెనీనా
- 'కిట్స్'లో ముగిసిన సంస్కృతి–2020 వేడుకలు
- ర్యాంప్‌పై అదరగొట్టిన విద్యార్థులు

హసన్‌పర్తి: హసన్‌పర్తి ఎర్రగట్టు గుట్ట సమీపాన ఉన్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న 'సంస్కృతి – 2020'లో భాగంగా టాలీవుడ్ గాయని రెనీనా తన పాటలతో ఆదరగొట్టింది. రెండు రోజుల పాటు సాగిన ఈ ఉత్సవం శనివారం ముగియగా.. చివరి రోజు రాత్రి పొద్దుపోయే వరకు రెనీనా ప్రదర్శన కొనసాగింది. ఈ మేరకు ఆమె పలు విజయవంతమైన సినిమాల్లో పాటు పాడుతు ండగా విద్యార్థులు అనుసరించారు. అలాగే, ఈలలు, కేకలతో ఉత్సాహంగా గడిపారు. సుమారు గంటన్నరకుపైగా ఆమె ప్రదర్శన ఇచ్చారు.

**రాంప్ అదిరెన్**

అంతకు ముందుకు విద్యార్థినులు ర్యాంప్‌పై ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాశ్చాత్య, సంప్రదాయ వేషధారణల్లో విద్యార్థులు ర్యాంప్‌పై నడిచారు. ఇక విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



ఫ్యాషన్ షోలో విద్యార్థులు



పాట పాడుతున్న గాయని రెనీనా



నృత్యం చేస్తున్న విద్యార్థులు



విద్యార్థుల నృత్య ప్రదర్శన



ర్యాంప్‌పై విద్యార్థినుల ఫ్యాషన్ షో



ఫ్యాషన్ షోలో విద్యార్థులు



పాట పాడుతున్న సినీ గాయకుడు రేవంత్





# 'సంస్కృతి' హుషారు

సిటీలోని కిట్స్ కాలేజీలో జాతీయ స్థాయి కల్చరల్ కార్నివాల్ సంస్కృతి– 20 ప్రోగ్రాం శుక్రవారం షురువైంది. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా ప్రముఖ కవి, గాయకుడు గోరేటి వెంకన్న హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పాట లేనిదే తెలంగాణ లేదన్నారు. యువత ప్రశ్నించే గుణం అలవర్చుకోవాలని సూచించారు. ఈసందర్భంగా స్టూడెంట్లు ట్రెడిషనల్ డ్రెస్సుల్లో అలరించారు. కల్చరల్ ప్రోగ్రాంలతో అదరగొట్టారు.

- హసన్‌పర్తి, వెలుగు

# ఉర్రూతలూగించిన సంస్కృతి-20





గాయకుడు రేవంత్ చేసిన సందడిని కెమెరాల్లో బంధిస్తూ హంగామా చేస్తున్న విద్యార్థులు

**భీమారం, న్యూస్‌టుడే:** వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం భీమారంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం రాత్రి 9.30 గంటలకు జాతీయ స్థాయి విద్యార్థి సాంస్కృతిక పండుగ సంస్కృతి-20 అదరహో అనిపించింది. కళాశాలకు సినీ గాయకుడు రేవంత్ రాకతో ప్రాంగణం సందడిగా మారింది. ఆయన ఆలపించిన పాటలు ఇంజినీరింగ్ విద్యార్థులను ఉర్రూతలూగించాయి. డీజే లైట్లు, మ్యూజిక్ సిస్టమ్‌తో కళాశాల ప్రాంగణం జిగేల్మనిపించింది. తొలుత గాయకుడు ఎల్.వి. రేవంత్ హాయ్ వరంగల్ ..అందరూ బాగున్నారా..హౌ వార్ యూ ఆల్ అంటూ! ఆప్యాయంగా పలుకరించడంతో విద్యార్థులు జేజేల వర్షం కురిపించారు. వేదికపైకి రాగానే గాయకుడు ఎల్.వి. రేవంత్ వద్దాడ్డే..వద్దాడ్డే.. నీలుక్కలు నీటి.. ఓ పిల్ల పిల్లచ్చి నీపై వాలే.. బి వచ్చి నీపై డీ పై వాలిందే.. నిన్నలా మొక్కలా లే.. కొత్తగా మత్తుగా ఉందిలే.. పెన్ను పేపర్ .. దల్లా రాయబట్టే.. అంటూ పాటలను వ.. కుని యువతను హుషారెత్తించారు. ప.. ర్థులు వేదిక కింద స్టెప్పులు వేసి అదుర్స్.. కిట్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి, అధ్యా.. త్‌తో కలిసి నృత్యం చేసి సందడి చేశారు. బాలీవుడ్ సింగర్, మ్యూజీషియన్ డీజే మార్క్ తనదైన పాటలతో హోరెత్తించారు. తొలుత కిట్స్ విద్యార్థులు వేదికపై చేసిన ర్యాంప్ వాక్, ఫ్యాషన్ షో, డిస్కో నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హైదరాబాద్‌కు చెందిన నిర్వేద బ్యాండ్ చేసిన మ్యూజిక్ అదుర్స్ అనిపించింది. ఈ కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ బాడీ



రేవంత్‌తో కలిసి నృత్యం చేస్తున్న కిట్స్ ప్రిన్సిపల్ కె.అశోక్‌రెడ్డి

## సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సింది యువతరమే

### జానపద గాయకుడు, రచయిత గోరటి వెంకన్న

**భీమారం, న్యూస్‌టుడే:** ఇంజినీరింగ్ చదువుతున్న యువతరం సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు కృషి చేయాలని తెలంగాణ జానపద గాయకుడు, రచయిత గోరటి వెంకన్న అన్నారు. వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం భీమారంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి విద్యార్థి సాంస్కృతిక పండుగ (సంస్కృతి- 20) కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువతరం పాశ్చాత్య నాగరికత మోజులో పడి వెలకట్టలేని మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నాశనం చేయవద్దని సూచించారు. సంస్కృతి-20 పేరుతో ఇంజినీరింగ్ విద్యార్థులు ఇంత చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన తెలిపారు. పలు సామాజిక అంశాలపై స్వయంగా రాసి పాడిన అద్భుతమైన పాటలను వేదికపై వెంకన్న ఆలపించి అందరినీ మంత్రముగ్ధులను చేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ పాటవాలను వెలికి తీసేందుకే సంస్కృతి-20 కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్, సంస్కృతి చైర్మన్ డాక్టర్ జి.రఘోత్తమరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వేదికలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడతాయన్నారు. వేదికపై విద్యార్థులు, అధ్యాపకులు రూపొందించిన సంస్కృతి-20 మేగజైన్‌ను గోరటి వెంకన్న, కెప్టెన్ లక్ష్మీకాంతరావు ఆవిష్కరించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ బాడీ చైర్మన్ డాక్టర్ ఎ.మూర్తిరాజు, ట్రెజరర్ పి.నారాయణరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి, యాజమాన్య సభ్యులు రాంరెడ్డి, హరీశ్, ప్రోగ్రాం కన్వీనర్ ఎం.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



సంస్కృతి-20 వేడుకలను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న గోరటి వెంకన్న

ఈనాడు
epaper.eenadu.net

# ఈనాడు వరంగల్

అర్బన్

శనివారం 29 ఫిబ్రవరి 2020 16 పేజీలు

ఉర్రూతలూగించిన

## సంస్కృతి-20



సినీ గాయకుడు రేవంత్ ఓరుగల్లులో సందడి చేశారు. తన ఆటాపాటలతో విద్యార్థులను ఉర్రూతలూగించారు.

వివరాలు 16లో..

భ

పేపర్ 1 - 2020
టర్ చరిత్ర
- 2020
టెన్త్ ఇంటర్
tibha.net

## టీ కౌన్సిల్ ఏర్పాటు

### ల్లడి

లతో సమావేశమయ్యారు.
చర్చించారు. దీని వలన
ాల గురంచి పవర్‌పా
షన్
ారు.
ాబాద్
్ద
గల్‌కు

మిగతా 2లో..



పాటలు పాడుతున్న విద్యార్థి



పాటలు పాడుతున్న రేవంత్



విద్యుత్ వెలుగుల్లో కళాశాల ప్రాంగణం

# హుషారెత్తించారు..

కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన సంస్కృతి -20

- పాల్గొన్న సింగర్స్ ప్రత్యూష, రేవంత్
- విద్యార్థుల కేరింతలతో మార్మోగిన కళాశాల ప్రాంగణం

**హసన్‌పర్తి, ఫిబ్రవరి 28:** ఎర్రగట్టుగట్టు వద్దగల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం రాత్రి జాతీయ సాంస్కృతికోత్సవం సంస్కృతీ-20 అలరించింది. సినీ సింగర్స్ ప్రత్యూష, ఇండియన్ ఐడల్ విన్నర్ ఎల్‌వీ రేవంత్, డీజే పాటలతో ఉర్రూతలూగించారు. రంగస్థలంలోని మంగమ్మా..మంగమ్మా, బాహుబలిలోని కొరుక్కుపో సీతనివితీరా, ఎవడంటా ఎవడంటా నిన్ను ఎత్తుకున్నది..లెజెండ్‌లోని సూర్యుడు, చంద్రుడు, అలా వైకుంఠపురంలోని నీ కాళ్లను పట్టుకు వదలని చూడే నా కళ్లు.. లాంటి పాటతో కళాశాల ప్రాంగణం అంతా ఉర్రూతలూగింది. విద్యార్థుల కేరింతలతో హోరెత్తింతి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ సంస్కృతికి మూలం జానపదం

- గాయకుడు గోరటి వెంకన్న

**హసన్‌పర్తి, ఫిబ్రవరి 28:** దేశ సంస్కృతికి మూలం జానపదం అని జానపద గాయకుడు గోరటి వెంకన్న అన్నారు. ఎర్రగట్టుగుట్ట వద్ద గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం విద్యార్థుల కార్నివాల్ సంస్కృతి-20 ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధుడు, రమణ మహర్షి, రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద, మహాత్మగాంధీలు నేర్పిన సంస్కృతి, అహింసా వాదాన్ని ఆదర్శంగా తీసుకుని జీవితంలో మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. . పంచబూతాలకు దగ్గరగా ఉన్న వాడే విజ్ఞానవంతుడవుతాడని, ఇంజనీరింగ్ విద్యార్థులకు పంచబూతాలను కాపాడే ఆధునిక సాంకేతికత అవసరమన్నారు. రైతులకు, పల్లె ప్రజలకు, కార్మికులకు దగ్గరయ్యే సహజ సిద్ధమైన సాంకేతికతపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. అణ్వాయుధాలకంటే ఆత్మస్థైర్యమే గొప్పదన్నారు. అనంతరం గోరటి వెంకన్న పాడిన పాటలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మానవీయ విలువలతో కూడిన జీవితాలను యువత ఆస్వాధించాలన్నారు. మన సంస్కృతీ దేశ మూలాలను ప్రేరేపించే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆకారపు హరీష్, డీన్ రఘోత్తంరెడ్డి, కన్వీనర్ నర్సింహారావు, నితిష్ భార్గవ్, పీఆర్వో దాసరోజు ప్రభాకరాచారి, విద్యార్థులు పాల్గొన్నారు.








# ఉర్రూతలూగించిన సంస్కృతి-20

కిట్స్‌లో సినీ గాయకుడు రేవంత్ సందడి
బీటెక్ విద్యార్థుల కేరింతలు
ఉత్సాహంగా సాగిన విద్యార్థుల పండుగ





గాయకుడు రేవంత్ చేసిన సందడిని కెమెరాల్లో బంధిస్తూ హంగామా చేస్తున్న విద్యార్థులు



గాయని ప్రత్యూష

**భీమారం, న్యూస్‌టుడే:** వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం భీమారంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం రాత్రి 9.30 గంటలకు జాతీయ స్థాయి విద్యార్థి సాంస్కృతిక పండుగ సంస్కృతి-20 అదరహో అనిపించింది. కళాశాలకు సినీ గాయకుడు రేవంత్ రాకతో ప్రాంగణం సందడిగా మారింది. ఆయన ఆలపించిన పాటలు ఇంజినీరింగ్ విద్యార్థులను ఉర్రూతలూగించాయి. డీజే లైట్లు, మ్యూజిక్ సిస్టమ్‌తో కళాశాల ప్రాంగణం జిగేల్మనిపించింది. తొలుత గాయకుడు ఎల్.వి. రేవంత్ హాయ్ వరంగల్ ..అందరూ బాగున్నారా!..హౌ వార్ యూ ఆల్ అంటూ! ఆప్యాయంగా పలుకరించడంతో విద్యార్థులు జేజేల వర్షం కురిపించారు. వేదికపైకి రాగానే గాయకుడు ఎల్.వి. రేవంత్ వద్దాద్దే..వద్దాద్దే.. నీలుక్కులు నీటెక్కులు వద్దు... .ఓ పిల్ల పిల్లచ్చి నీపై వాలే..బి వచ్చి సీపై వాలే, సీ వచ్చి డీ పై వాలిందే.. నిన్నలా మొక్కలా లేనులే ఇంకేదో కొత్తగా మత్తుగా ఉందిలే.. పెన్ను పేపర్ చేతబట్టి తోచిందల్లా రాయబట్టి.. అంటూ పాటలను వరుసగా అందుకుని యువతను హుషారెత్తించారు. పలువురు విద్యార్థులు వేదిక కింద స్టేప్పులు వేసి అదుర్స్ అనిపించారు. కిట్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి, అధ్యాపకులు రేవంత్‌తో కలిసి నృత్యం చేసి సందడి చేశారు. బాలీవుడ్ సింగర్, మ్యూజీషియన్ డిజే మార్క్ తనదైన పాటలతో హోరెత్తించారు. తొలుత కిట్స్ విద్యార్థులు వేదికపై చేసిన ర్యాంప్ వాక్, ఫ్యాషన్ షో, డిస్కో నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హైదరాబాద్‌కు చెందిన నిర్వేద బ్యాండ్ చేసిన మ్యూజిక్ అదుర్స్ అనిపించింది. ఈకార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ బాడీ ఛైర్మన్ డాక్టర్ ఏ.మూర్తిరాజు, ట్రెజరర్ పి.నారాయణరెడ్డి, యాజమాన్య సభ్యులు ఆకారపు హరీశ్, ప్రోగ్రాం కన్వీనర్ ఎం.నర్సింహారావు, విద్యార్థి ప్రతినిధులు నితీశ్‌భార్గవ్, జి. సుజన్‌కుమార్, డాక్టర్ డి.ప్రభాకరాచారి, సుహృత్‌రెడ్డి, రిత్విక్‌రెడ్డి, అనుష్మాన్, గోపి, వేణుగోపాల్, చరణ్‌రెడ్డి, రోహిత్‌శ్చంద్రతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



రేవంత్‌తో కలిసి నృత్యం చేస్తున్న కిట్స్ ప్రిన్సిపల్ కె.అశోక్‌రెడ్డి






# పాట లేకుంటే.. తెలంగాణ లేదు

○ కవి, జానపద గాయకుడు గోరేటి వెంకన్న ○ కిట్స్ సంస్కృతి–20 వేడుకలు ప్రారంభం




మాట్లాడుతున్న జానపద గాయకుడు గోరేటి వెంకన్న





**హసన్‌పర్తి, వెలుగు:**

హసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలోని కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో స్టూడెంట్ ఆక్టివిటీస్ సెంటర్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి స్టూడెంట్ కల్చరల్ కార్నివాల్ సంస్కృతి-20 కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన కవి, జానపద గాయకుడు గోరేటి వెంకన్న మాట్లాడుతూ ట్రంప్ ఇచ్చిన విమానం కన్నా దేశ సైనికుల ఆత్మస్థైర్యం గొప్పదని అన్నారు. బుద్ధుడు, రమణ మహర్షి, రవీంద్రనాథ్ ఠాగూర్, వివేకానంద, గాంధీ మహాత్ముడు నేర్పిన సంస్కృతి, అహింసా వాదాన్ని అనుసరిస్తూ జీవితంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం జీవిత పరిణామంపై పాటల రూపంలో వివరించారు. 'నన్నుగన్న తల్లి నా రాయలసీమ, మందేట పోతుంది ఎలమంద, పల్లె కన్నీరు పెడుతుందో' పాటలు పాడి స్టూడెంట్లలో ఉత్తేజం నింపారు. పాటలు లేనిదే తెలంగాణ లేదని, దేశ సంస్కృతికి మూలం మన జానపదం అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఇచ్చిన విమానం కన్నా..మన సైనికుల ఆత్మస్థైర్యం గొప్పదని అన్నారు. అనంతరం కాలేజీ ప్రిన్సిపల్ కే.అశోక్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి, మూలలను ప్రేరేపించేలా యువత మానవీయ విలువలతో జీవించాలని కోరారు. కార్యక్రమంలో కిట్స్ యాజమాన్య సభ్యుడు ఆకారపు హరీష్ రాజ్, సంస్కృతి చైర్మన్ స్టూడెంట్ గౌతంరెడ్డి, నర్సింహారావు, నారాయణరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ





## కిట్స్‌లో ఘనంగా

# 'సంస్కృతి'

20

- అలరించిన గోరటి వెంకన్న, రేవంత్ గీతాలు
- జానపద, పాప్ సంగీతంతో ఉర్రూతలూగిన యువత



మాట్లాడుతున్న గోరటి వెంకన్న

## రికార్డుల ప్రక్షాళన

Date : 29/02/2020 EditionName : Warangal Urban PageNo : Page 01

నమస్తే తెలంగాణ

20 నమస్తే తెలంగాణ శనివారం 29, ఫిబ్రవరి 2020 - వరంగల్ అర్బన్ ntnews.com ntwarangal.com


పాటలు పాడుతున్న రేవంత్, ప్రత్యూష


హాజరైన విద్యార్థులు


కేరింతలు కొడుతున్న విద్యార్థినులు

# భారతీయ సంస్కృతి గొప్పది

- పని, పాటది విడదీయరాని బంధం
- మానవీయ విలువలను కాపాడాలి
- ప్రముఖ కవి గోరటి వెంకన్న
- కిట్స్ కళాశాలలో ఉత్సాహంగా 'సంస్కృతి-20



కిట్స్ సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రముఖ కవి గోరటి వెంకన్న, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి

**భీమారం, ఫిబ్రవరి 28:** ప్రపంచంలోనే భారతీయ సంస్కృతి గొప్పదని ప్రముఖ కవి, సినీ రచయిత, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న అన్నారు. భీమారం కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం 'సంస్కృతి-20' కార్యక్రమాన్ని గోరటి వెంకన్న జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంస్కృతీ, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. మన సంస్కృతిని ప్రపంచ దేశాలు అవలంభిస్తున్నాయని తెలిపారు. మేధావులు, విద్యావంతులు ప్రశ్నించడం అలవర్చుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం హింసకు తావులేకుండా ప్రశాంతంగా, సుభిక్షంగా ఉందన్నారు. ఊరు భాషయే భాషకు పునాది అని, పల్లె పాటకు భూమిక అవుతుందన్నారు. పని-పాట సంస్కృతి గొప్పదన్నారు. బుద్ధుడి బోధనలు అనుసరణీయమని, మహాత్మగాంధీ, రమణ మహర్షి, రవీంద్రనాథ్ ఠాగూర్ చూపిన మార్గంలో పయనించాలని సూచించారు. అహింస, శాంతియుత జీవనం ప్రజలకు అవసరమని వేయి ఏళ్ల కిందనే మార్గ నిర్దేశనం చేశారన్నారు. పంచభూతాలను కాపాడుకోవాలని, విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. నేటి సాంకేతిక యుగంలో సెల్‌ఫోన్స్, ఇంటర్‌నెట్‌లాంటి సామాజిక మధ్యమాలకు బానిసకాకుండా మానవీయ విలువలను కాపాడవలసిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. నిరంతరం చదువుతో పోటీ పడే విద్యార్థులు మానోసికోల్లాస కార్యక్రమాలతో ఒత్తిడి జయించవచ్చున్నారు. విద్యార్థులు సమాజం కోసం పని చేయాలని సూచించారు. కిట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి, ఆకారపు హరీశ్, కిట్స్ సంస్కృతి-20 చైర్మన్ ప్రొఫెసర్ రఘోత్తమరెడ్డి, సంస్కృతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ నర్సింహారావు, ప్రభాకరాచారి, విద్యార్థి నాయకులు నితిన్‌భార్గవ్, పజన్‌కుమార్, రుత్విక్‌రెడ్డి, వేణుగోపాల్, గోపి పాల్గొన్నారు.

**అలరించిన ఆట, పాట**

కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారంరాత్రి ప్రముఖ సినీ గాయకుడు ఎల్‌వీ రేవంత్, ప్రత్యూషలు తమ ఆట పాటలతో ఉర్రూతలూగించారు. రేవంత్ ఆలపించిన అల.. వైకుంఠపురం, లెజెండ్ చిత్రాల్లోని పాటలు విద్యార్థుల్లో జోష్ నింపాయి. సింగర్ ప్రత్యూష ఆలపించిన సామజవరగమనా.. సాంగ్‌కు విద్యార్థులు కేరింతలు కొట్టారు.

మాట్లాడుతున్న గోరేటి వెంకన్న





# అహింసా మార్గమే అనుసరణీయం

- సంస్కృతి, సంప్రదాయాలను రక్షించుకోవాలి
- జానపద కళాకారుడు గోరేటి వెంకన్న
- కిట్స్‌లో ప్రారంభమైన 'సంస్కృతి–2020'
- ఉర్రూతలూగించిన గాయకుడు రేవంత్

హసన్‌పర్తి: గాంధీ, గౌతమ బుద్ధుడు బోధించిన అహింసా మార్గమే అందరికీ అనుసరనీయమని ప్రముఖ జానపద కళాకారుడు గోరేటి వెంకన్న అన్నారు. హసన్‌పర్తి ఎర్రగట్టు గుట్టలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి విద్యార్థి సదస్సు 'సంస్కృతి–2020' శుక్రవారం ప్రారంభమైంది. ఈ మేరకు ఉదయం జరిగిన సమావేశంలో వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పంచభూతాలకు దగ్గరగా ఉన్న వారే విజ్ఞానవంతులని పేర్కొన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంటూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. పాశ్చాత్య ప్రభావానికి గురైన కొందరు పెడదారులు పడుతుండడం ఆవేదన కలిగిస్తోందన్నారు. అనంతరం

- మిగతా 2లో▸

# అహింసా మార్గమే అనుసరణీయం

▶మొదటిపేజీ తరువాయి

మానవ జీవిత పరిణామాలను జానపద పాటల రూపంలో ఆలపించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి మన దేశ మూలాలను ప్రేరేపించేలా ఉండాలని చెప్పారు. మానవీయ విలువలతో కూడిన జీవితాన్ని యువత ఆస్వాదించాలని సూచించారు. కిట్స్ కళాశాల పాలక వర్గ సభ్యుడు ఆకారపు హరీష్ మాట్లాడుతూ క్రమ శిక్షణే ఆయుధంగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్నను సన్మా నించగా 'సంస్కృతి' చైర్మన్ ప్రొఫెసర్ రఘోత్తం రెడ్డి, కన్వీనర్ నర్సింహారావు, విద్యార్థి కోఆర్డినే టర్ దొంతు నితీష్‌భార్గవ్, విద్యార్థి ప్రతినిధులు సుప్రూత్‌రెడ్డి, రుత్విక్‌రెడ్డి, అనుష్మాన్, వేణు గోపాల్, గోపి, చరణ్‌రెడ్డి, రోహిత్‌చంద్ర, పీ ఆర్వో ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.



గోరేటి వెంకన్నను సన్మానిస్తున్న కళాశాల ప్రతినిధులు

## అదరగొట్టిన రేవంత్

'సంస్కృతి'లో భాగంగా శుక్రవారం రాత్రి ఏర్పాటుచేసిన ప్రదర్శనలో ప్రముఖ గాయ కుడు రేవంత్ ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రేవంత్ పాటలు పాడుతుండగా విద్యార్థులు కేరింతలు కొట్టారు. హమ్ తేరా బిన్.. యవడటా.. యవడటా..., సఖియా... చెలియా, ఆడువారు మాటలకే అర్థాలే వేరులే, అమ్మాయే సన్నగా అరనవ్వే నవ్వగా... తదితర పాటలతో ఆయన ఉర్రూతలూగించారు.



రేవంత్ పాడుతుండగా కేరింతలు కొడుతున్న విద్యార్థినులు

ఆంధ్రజ్యోతి
వరంగల్ అర్బన్
ఆదివారం 1, మార్చి 2020



ఫ్యాషన్ షోలో విద్యార్థిని



బాలీవుడ్ సింగర్ రవీనా రెడ్డి

# సూపర్ షో

- కిట్స్‌లో వైభవంగా 'సంస్కృతి' సంబరాలు
- ఆకట్టుకున్న విద్యార్థుల ఫ్యాషన్ పరేడ్
- దుమ్మురేపిన బాలీవుడ్ సింగర్ రవీనారెడ్డి

Scanned with CamScanner

# కిట్స్ స్టూడెంట్స్ అదుర్స్




**హసన్ పర్తి, వెలుగు :** కిట్స్‌స్టూడెంట్స్‌దుమ్ము లేపిన్రు.. వివిధ సాంప్రదాయ దుస్తులు ధరించి ర్యాంప్ పై సందడి చేశారు. కిట్స్ కాలేజీలో రెండు రోజుల జాతీయ స్థాయి కల్చరల్ కార్నివాల్ సంస్కృతి–20 సంప్రదాయం, ఆధునికత మేలవింపుగా సాగి యువతను ఉర్రూతలూగించింది. శనివారం వెస్టర్న్ బిట్స్ లతో మొదలైంది. ఉదయం డాన్సులు, పాటలు, ఆర్ట్ గోలరీ, సోలో సింగింగ్, ఫోక్ సింగింగ్, డాన్స్ ఫర్ఫార్మెన్స్, బ్యాండ్ పర్ఫామెన్స్, రాక్ బ్యాండ్, ఫ్యాషన్ షోలు నిర్వహించారు. రాత్రి మ్యూజిక్ పాటలు డాన్స్ లతో ప్రముఖ బాలీవుడ్ సింగర్ రనైనా రెడ్డి నైట్ షో, జిగేల్ జిగేల్ లైట్ తేజ వసంత వేళలో స్టూడెంట్స్ డాన్స్ లు కేరింతలతో కొనసాగింది.



